క్లుప్తంగా

ఆలయాల నిర్మాణాలకు భూమిపూజ



బేతాపల్లిలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, నాయకులు

గుత్తి రూరల్: మండలంలోని జక్కలచెరువు, టి.కొత్తపల్లి, బేతాపల్లి, అబ్బేదొడ్డి, మాముడూరు గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు శనివారం భూమిపూజ నిర్వహించారు. జక్కలచెరువు గ్రామంలోని బాల గురుస్వామి ఆలయానికి రూ.10 లక్షలు, టి.కొత్తపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.10 లక్షలు, బేతాపల్లిలో సుంకులమ్మ ఆలయానికి రూ.10 లక్షలు, అబ్బేదొడ్డిలో శివాలయానికి రూ.10లక్షలు, మాముడూరులో ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.10 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఆయా గ్రామాల్లో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. నాయకులు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, బేడలవెంకట్రాముడు, లాలూనాయక్, వెంకటేశ్వరరెడ్డి, మహాలింగ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, హరికృష్ణ, అరటిపండ్ల చంద్ర, ఎస్సీ రంగయ్య, ఎంపీటీసీ లాలెప్ప పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



కేసులను పరిష్కరిస్తున్న జడ్జి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: రాజీమార్గమే రాజమార్గంగా భావిస్తూ కేసులను పరిష్కరించుకోవాలని తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం స్థానిక కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్ విజయవంతం కావాలంటే అందరి సహకారం ఉండాలన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించుకునేందుకు ఇదొక చక్కటి వేదికన్నారు. ఈసందర్భంగా 206 కేసులను పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు.

గుత్తి: పట్టణంలోని ఏడీజే కోర్టుతో పాటు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో శనివారం ఏడీజే సాధు బాబు ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి విశ్వనాథ్ ఆచారి, జూనియర్ సివిల్ జడ్జి దీప్తి జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 143 కేసులను పరిష్కరిస్తూ తీర్పులు వెలువరించారు.

511 కేసుల పరిష్కారం



గుంతకల్లులో కేసులు పరిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథ ఆచారి

గుంతకల్లుటౌన్: స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టులో శనివారం సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీవిశ్వనాథ ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 511 కేసులు పరిష్కారమైయ్యాయి. లోక్‌అదాలత్ సభ్యులు సి.వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, ఏపీపీ హేమలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యూనస్ అహ్మద్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 16జిటిఎల్504ఎ-- గుంతకల్లులో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళుర్పింస్తున్న దృశ్యం

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

గుంతకల్లు/గుత్తి/గుత్తిరూరల్/యాడికి: గుంతకల్లులో పట్టణ అవోపా ఆధ్వర్యంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవీమాత ఆలయం వద్ద చలివేంద్రం ప్రారంభించారు. అలాగే గుత్తి, యాడికి మండలాల్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

అర్బన్ ఎస్ఐ బదిలీ

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి అర్బన్ ఎస్ఐ ముత్యాల రామకృష్ణను అనంతపురం వన్‌టౌన్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కేకే అన్బురాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎస్ఐ రామకృష్ణ శనివారం ఇక్కడి నుండి రిలీవ్ అయ్యారు.

ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 10వ సచివాలయం (14వ వార్డు)లో శనివారం లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకున్న 105 మంది లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృపా సుజాతమ్మ, వార్డు ఇన్‌చార్జ్ బింగి కిరణ్‌బాబు, సచివాలయ కన్వీనర్ హేమలత, వైఎస్సార్ సీపీ నాయకులు బషీర్, సత్యనారాయణ రెడ్డి, టోపీ వలి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

చిరకాల వాంఛ నెరవేరిన వేళ



ఆర్‌యూబీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, రైల్వే అధికారులు

గుంతకల్లు: పట్టణ అభివృద్ధికి అవరోధంగా, వాహనాదారుల రాకపోకలకు అటంకంగా మారిన ధర్మవరం ఎల్‌సీ గేట్ తొలగించి, ఆ స్థానంలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు శనివారం భూమి పూజ చేశారు. మూడు దశాబ్దాల సమస్య పరిష్కారం కావడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు-కల్లూరు రైలు మార్గంలోని ధర్మవరం లెవల్ క్రాసింగ్ గేట్ (నం.157) తొలగించేందుకు ఇటీవల టెండర్లు నిర్వహించిన విషయం తెలిసిందే. శనివారం పట్టణంలోని ధర్మవరం ఎల్‌సీ గేట్ వద్ద దాదాపు రూ.8.50 కోట్లతో నిర్మిస్తున్న ఆర్‌యూబీకు ఎమ్మెల్యే వె.వెంకటరామిరెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, రైల్వే సీనియర్ డీఈఎన్ కోర్డినేషన్ అక్కిరెడ్డి, సీనియర్ డీఎఫ్ఎం ప్రదీప్‌బాబు ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వైవీఆర్ గుంతకల్లు-కల్లూరు రైలు మార్గంలోని ధర్మవరం ఎల్‌గేట్ వల్ల దాదాపు 30 ఏళ్లుగా పట్టణ ప్రజలు నరకయాతన అనుభవించారు. ఈ మార్గం డబ్లింగ్ కావడంతో అరగంటకు ఒక సారి గేట్ వేయడంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారి వాహనాదారులు, పాదచారులు చాలా ఇబ్బందులకు పడ్డారు. దీంతో సమస్య పరిష్కారానికి ఓ చాలెంజ్‌గా తీసుకొని సంబంధింత విభాగాల అధికారులతోపాటు డీఆర్ఎం, జీఎం, రైల్వే బోర్డుకి తీసుకెళ్లి మూడు దశాబ్దాల కళను నేరవేర్చనందకు సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా కసాపురం రైల్వే మోరీ, రోటరీ హెస్కూల్ వద్ద ఎఫ్ఓబీ నిర్మాణానికి కూడ తర్వలోనే టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్‌సీ గేట్ విషయం కొంతమంది రాజకీయం చేశారని, కేవలం పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి పూర్తి చేశామే తప్ప మా స్వార్థం కోసం కాదని హితువు పలికారు. రైల్వే అధికారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి ఫలితంగానే ఆర్‌యూబీ నిర్మాణం సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్.రామలింగప్ప, వీరశైవ లింగయాత కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాటిల్ యుగంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బి.సుంకప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, టీపీఓ సత్తార్, కౌన్సిలర్లు చాంద్‌బాషా, కే లింగన్న, సమో బాషా, చాముండేశ్వరి, లక్ష్మీదేవి, మోహర్నీషాబేగం, విద్యారాణి, వార్డు ఇన్‌చార్జ్లు ఎస్.వీరేష్, ఏఎండీ యూనస్, మస్తాన్, సంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జునశాస్త్రి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గోపా జగదీష్, మైనార్టీ విభాగం నాయకులు సీఎం బాషా, ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నమ్మకాన్ని వమ్ము చేయం



గుంతకల్లు వైఎస్సార్ సర్కిల్‌లో సంబరాలు జరుపుకుంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

గుంతకల్లు/టౌన్/గుత్తి/పామిడి: తనపై నమ్మకం ఉంచి వరసగా మూడోసారి గుంతకల్లు నియోజవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ప్రకటించడం చాలా సంతోషమని..సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామ రక్షగా నిలిచి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఆయనకు బహుమతిని ఇస్తానాని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైవీఆర్ పేరు ఖరారు చేయడంతో ఆయన కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి జగనన్న వెంటే ముందుకు సాగుతున్నామన్నారు. నా మీద నమ్మకంతో 2014, 2019, 2024 అస్లెంబీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వడం హర్షనీయమన్నారు. అంతకముందు వైవీఆర్‌కు భార్య శారదమ్మ, కూమర్తెలు నైరుతిరెడ్డి (మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్), నిషిత రెడ్డి, అల్లుళ్ల మంజునాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపి ఆల్ ది బెస్ట్ తెలిపారు.

సంబరాల్లో పార్టీ శ్రేణులు..

గుంతకల్లు అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే వైవీర్ పేరు పార్టీ అధిష్టానం ప్రకటించడంతో గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లోని పార్టీశ్రేణుల్లో ఆనందం వెల్లి విరిసింది. నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

సంక్షేమ పథకాలే విజయ సోపానాలు



ఓటర్లకు అభివాదం చేస్తున్న శింగనమల అభ్యర్థి వీరాంజనేయులు

యల్లనూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలని వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. శనివారం కూచివారిపల్లి, బొప్పేపల్లి, బుక్కాపురం, కొడవండ్లపల్లి, చింతకాయమంద, గొడ్డుమర్రి, శింగవరం, కొత్తపల్లి, కల్లూరు, దంతలపల్లి, నీర్జాంపల్లి గ్రామాల్లో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాకు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. అమ్మ ఒడి, చేయూత, డ్వాక్రా సంఘాల ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇచ్చిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంలో మరోసారి జరగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలన్నారు. చంద్రబాబు మాయ మాటలను నమ్మి ఓటర్లు మోసపోవద్దన్నారు. ఓ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనను నమ్మి శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం చాలా గొప్ప విషయమని సీఎం జగన్, ఎమ్మెల్యే పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డికి రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వర రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం నాయుడు, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్‌నాయుడు, సర్పంచు నాగమహేశ్వరరెడ్డి, కోఆప్షన్ మెంబరు బషీరు, సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు యోగానందరెడ్డి, వెంకటశివారెడ్డి, మల్లారెడ్డి, తిరుపతినాయుడు, చిన్నసుబ్బిరెడ్డి, సూర్యనారాయణనాయుడు, పెద్దిరాజు, జగన్మోహన్‌నాయుడు, రఘునాథ్‌నాయుడు, శ్రీనివాసులు, రామాంజనేయరెడ్డి, జాఫర్, చాంద్‌బాష, హాజీవలి తదితరులు పాల్గొన్నారు.

నేడు పుట్లూరు మండలంలో ప్రచారం

పుట్లూరు: మండలంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిమ్మాపురం, ఎస్.గూడూరు, గాండ్లపాడు, తక్కళ్లపల్లి, పుట్లూరు, పి.చింతలపల్లి, గోపురాజుపల్లి, సి.వెంగన్నపల్లి, కోమటికుంట్ల, గరుగుచింతపల్లి, కందికాపుల గ్రామాల్లో ప్రచారం కొనసాగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకర్గ పరిశీలకుడు రమేష్‌రెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. ఉదయం 8 గంటలకు తిమ్మాపురం గ్రామం నుంచి ప్రచారం ప్రారంభిస్తామన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

పామిడి: మండలంలోని రామగిరి, రామగిరి ఎగువ, దిగువతండా గ్రామాల్లో రూ.40 లక్షల వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గుంతకల్లు ఎమ్మెల్యే ఆదేశాలతో వైఎస్సార్‌సీపీ నాయకులు భూమిపూజ చేశారు. తాగునీటి సౌకర్యార్థం రామగిరి దిగువతండా, ఎగువ తండా గ్రామాల్లో జెడ్పీ నిధులు రూ.10 లక్షలు, అదే గ్రామాలకు జేజేఎం పథకం కింద రూ.15.40 లక్షలు వెచ్చించినున్నట్లు వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. అలాగే కట్టకిందపల్లి గ్రామంలో రూ.5 లక్షల నిధులతో తాగునీటి ఎద్దడి నివారిస్తామన్నారు. ఈ పైప్‌లైన్, బోర్ల ఏర్పాటు పనులకు ఆయన భూమిపూజ చేశారు. రామగిరిలో చిన్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే చొరవతో రూ.10 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఆలయ నిర్మాణానికి సోమశేఖర్, నీలంకాంతారెడ్డి, బోయ రామాంజనేయులు తదితరులు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, సర్పంచ్ పార్వతి, బద్రీనాయక్, హరినాథ్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మనోజ్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకు ఏర్పాటుకు భూమిపూజ

గార్లదిన్నె: మండలంలోని జంబులదిన్నె గ్రామంలో శనివారం నీటి ట్యాంకు ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ నాయకులు భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కరించడానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఆదేశాల మేరకు గ్రామంలో నీళ్ల ట్యాంకు ఏర్పాటుకు భూమిపూజ చేశామన్నారు. పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం సాకారం

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు, రైతులకు గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు అందిస్తూ గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి అన్నారు. మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చిదంబరితో కలసి ఆమె శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, రామరంగారెడ్డి, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, సూర్యనారాయణరెడ్డి, శేఖర్, పీఆర్ డీఈ మురళీధర్, కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేశవరాయునిపేట గ్రామంలో ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో లక్షుంపల్లె, తూట్రాళ్లపల్లె సర్పంచులు పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, యాడికి సింగిల్ విండో అధ్యక్షుడు కొట్టే వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి వాసుదేవరెడ్డి, మోపిరెడ్డి, చంద్రనారాయణ రెడ్డి, రామ్మోహన్, బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న అడ్మిన్ సెక్రటరీలు, అమినిటీస్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలకు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కమిషనర్ వార్డు పర్యవేక్షణ సమయంలో డ్యూటీలో లేకపోవడం, యూనిఫాం ధరించనందుకు ఆయన షోకాజ్ నోటీసులిచ్చారు.

ప్రశాంతంగా వేలం

యాడికి: స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం దినసరి మార్కెట్, బస్టాండు, జంతువధశాల బహిరంగ వేలం నిర్వహించారు. దినసరి మాంసపు దుకాణాల నుంచి సుంకం వసూలు చేసుకునే హక్కును రూ.32,960కు ఆదినారాయణ దక్కించుకున్నట్లు ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు తెలిపారు. దినసరి మార్కెట్‌ను రూ.4,12,000కు గంగాధర్, బస్టాండును కోడి చలపతి రూ.2,79,645కు వేలంలో దక్కించుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచు అనూరాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, దేవదాయ ఈఓ దుర్గా ప్రసాద్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

యాడికి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి శనివారం తెలిపారు. వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

తాగునీటి కష్టాలకు చెక్

పామిడి: గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు పామిడి వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో గుత్తి ప్రజల తాగునీటి ఇక్కట్లు తీర్చేందుకు పామిడి పెన్నానదిలో రెండు బోర్లలో మోటార్లను ఏర్పాటు చేశారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జోజోడే కుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.మధుసూధన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి మోటార్లను ప్రారంభించారు. చెడిపోయిన మోటార్ల స్థానంలో కొత్త మోటార్లను ఏర్పాటు చేశారు. నాయకులు రజాక్, అనుంపల్లి సూరి, జనార్ధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గౌస్, అబుసాలేహా, సల్మా, నాగేష్‌యాదవ్, జాఫర్, సురేంద్ర పాల్గొన్నారు.

ఏఆర్ ఏఎస్ఐ ఇంట్లో చోరీ

గుంతకల్లు రూరల్: పట్టణంలోని అంజలీ నగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. ఆలస్యంగా ఈ విషయం వెలుగు చూసింది. బాధితులు, కసాపురం ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపిన మేరకు.. రామకృష్ణ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఫోర్స్‌లో ఏఎస్ఐగా కర్నూలులో విధులు నిర్వర్తిస్తున్నారు. కుమారుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈ క్రమంలో రామకృష్ణ భార్య 20 రోజుల క్రితం బెంగళూరులోని కుమారుడి వద్దకు వెళ్లింది. విధి నిర్వహణలో భాగంగా రామకృష్ణ గత సోమవారం ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. ఇదే అదనుగా భావించిన దుండగులు ఇంట్లోకి చొరబడి రూ. 5లక్షల నగదు, రూ.70 వేల చిల్లర నాణేలతో పాటు వెండి వస్తువులను ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం ఇంటికి చేరుకున్న వారు దొంగతనం జరిగినట్లు గుర్తించి కసాపురం పోలీసులకు సమాచారం మిచ్చారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఇంటికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. ఇద్దరు యువకులు దొంగతనం చేసినట్లు గుర్తించారు. క్లూస్ టీమ్ సభ్యులు కూడా చేరుకొని పరిశీలన చేపట్టారు.

రేషన్ బియ్యం పట్టివేత

గార్లదిన్నె: మండలంలోని మర్తాడుక్రాస్‌లో సబ్సిడీ రేషన్ తరలిస్తున్న బియ్యం ఆటోను పట్టుకున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. గార్లదిన్నెకు చెందిన శ్రీనివాసులును అరెస్టు చేశామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి ఆటోను రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం



గన్నెవారిపల్లె కాలనీలో పైప్‌లైన్ పనులకు భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: 'తాడిపత్రిలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం. కొందరు పార్టీ వీడుతున్నారన్న ప్రచారం జరుగుతోందని, వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చలేదంటూ ఆరు నెలలుగా తన వద్దకు రావడం లేదని, అలాంటి వారి వల్ల పార్టీకి నష్టం లేదు' అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. రెండో సారి తనకు పార్టీ టికెట్ కేటాయించడంపై ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేందుకు శనివారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తనపై నమ్మకం ఉంచి తాడిపత్రి టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాడిపత్రిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తానన్నారు. వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తా..

తాడిపత్రిటౌన్: గన్నెవారిపల్లె కాలనీలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం ఆయన కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కాలనీకి రూ.40 లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో కాలనీలోని ఇంటర్నల్ పైప్‌లైన్ పనులు చేపడతామన్నారు. ఇప్పటికే కాలనీ తాగునీటి అవసరాల దృష్ట్యా ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ఆవరణలో 2 లక్షల లీటర్ల నీటి సంపును ఏర్పాటు చేశామన్నారు. కాలనీలో పెద్దఎత్తున సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. వీధుల్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కారంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. కాలనీలో సమస్యల పరిష్కారంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీరాములు, ఏఈలు ఐజయ్య, నాయకులు ఆలూరు రామేశ్వరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, రవికుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలు తర్వాత ఇంటికి చేరిన విద్యార్థి



విద్యార్థిని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్ఐ మహమ్మద్ గౌస్

గార్లదిన్నె: గార్లదిన్నెకు చెందిన ఓ విద్యార్థి ఆరు నెలల క్రితం తప్పిపోవడంతో శని వారం గార్లదిన్నె ఎస్ఐ మహమ్మద్ గౌస్ బాలుని ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యుల కు అప్పగించారు. ఎస్ఐ మాట్లాడుతూ గార్లదిన్నెకు చెందిన గట్టు వెంకటరామిరెడ్డి కుమారుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి విజయవాడలో శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. గత ఏడాది వినాయక చవితి పండుగ సెలవులకు సొంత గ్రామం గార్లదిన్నెకు వచ్చి సెప్టెంబర్ 21న సాయంత్రం 6.30 గంటలకు అనంతపురం రైల్వే స్టేషన్‌లో తన స్నేహితులతో కలసి విజయవాడకు వెళ్లే రైలు ఎక్కాడు. రాత్రి సమయంలో వైఎస్సార్ జిల్లా యర్రగుంట్ల రైల్వే స్టేషన్‌లో దిగి వెళ్లిపోయాడు. ఎక్కడా అతడి ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అతడు ఇటీవల ఇన్‌స్టాగ్రాంలో ఫోటో అప్‌లోడ్ చేయడంతో పోలీసులు గమనించి టెక్నాలజీ ఆధారంగా ఫోన్ నెంబర్ లొకేషన్ ఆధారంగా ప్రకాశం జిల్లా మర్కాపురం మండలం, కంబం గ్రామంలో ఉన్నట్లు తెలుసుకున్నారు. వెంటనే జమేధార్ ఫిరోజ్ ఖాన్, కానిస్టేబుల్ వెంకటేష్‌ను మర్కాపురానికి పంపి విద్యార్థిని గార్లదిన్నె పోలీస్ స్టేషన్‌కు పిలుచుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరునెలల తర్వాత కుమా రుడు ఇంటికి రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసి గార్లదిన్నె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల నిబంధనలు అమలు చేయండి

శింగనమల/పెద్దవడుగూరు/పుట్లూరు/యల్లనూరు: శనివారం నుంచి ఎన్నికల కోడ్ అమలవుతుందని, ఎన్నికల నిబంధనలు అమలు చేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శ్రీను ఆదేశించారు. శనివారం శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పార్టీల జెండాలు, పోస్టర్లు తొలగించాలన్నారు. రాజకీయ నేతల విగ్రహాలుంటే ముసుగు వేయాలన్నారు. అలాగే ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని పెద్దవడుగూరు తహసీల్దార్ శేషారామ్ సింగ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రి, పుట్లూరు తహసీల్దార్ మల్లికార్జునస్వామి సూచించారు.

మూడు గ్రామాల్లో విస్తృత ప్రచారం



కొట్టాలపల్లిలో ప్రచారం చేస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దపప్పూరు: మండలంలోని కొట్టాలపల్లి, కమ్మవారిపల్లి, పెద్దయక్కలూరు గ్రామాల్లో శనివారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. అలాగే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామి రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీ నాగవేణి, నాయకులు రాంబాబు, అశోక్‌నాయుడు, గంగిరెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, ఎర్రగుడి రవికుమార్ రెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంటు అమర్‌నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తాడిపత్రిరూరల్: పట్టణంలోని జయనగర్ కాలనీ, మండలంలోని చుక్కలూరు, ఆలూరు, తిమ్మేపల్లి, గన్నెవారిపల్లిలో ఐదుగురికి రూ.5.90 లక్షల విలువ చేసే చెక్కులను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అందజేశారు. అంతకుమునుపు స్థానిక పార్టీ కార్యాలయంతో 103 మంది వాహనాల యజమానులు, డ్రైవర్లకు రూ.10 లక్షల విలువచేసే ఇన్స్‌రెన్స్ కవరేజ్ పత్రాలను అందించారు.

ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు

గుంతకల్లుటౌన్/తాడిపత్రి అర్బన్: కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో శనివారం రాత్రి గుంతకల్లు, తడిపత్రి పట్టణంలోని వివిధ కూడళ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేయించిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య సూచించారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఏసీపీ అబ్దుల్‌సత్తార్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గుంతకల్లు, తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు అధికారులు ముసుగులు వేశారు.

పోలింగ్ శాతం పెంచాలి

యల్లనూరు: పోలింగ్ శాతం పెంచేందుకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఐకేపీ ఏపీఎం ముత్యాలప్ప, సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు, వీఆర్వో వినోద్, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు తహసీల్దార్‌గా రాజశేఖర్

అనంతపురం అర్బన్: పెద్దపప్పూరు మండల తహసీల్దార్‌గా రాజశేఖర్‌ను నియమించారు. ఈ మేరకు కలెక్టర్ ఎం.గౌతమి ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న రాజశేఖర్‌కు తహసీల్దార్‌గా ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ అనంతపురం జిల్లాకు కేటాయించింది. దీంతో ఆయన కలెక్టర్ వద్ద రిపోర్టు చేసుకున్నారు. ఈ మేరకు ఆయనకు పెద్దపప్పూరుకు పోస్టింగ్ ఇచ్చారు.